ప్రజాశక్తి

మంగళవారం 5 నవంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

రాజధానిలో శాశ్వత ముంపు నివారణ

సిఆర్‌డిఎ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

- రిజర్వాయర్ల నిర్మాణంపై సిఆర్‌డిఎ దృష్టి
- ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల వత్తిడితో దిగొచ్చిన ప్రభుత్వం
- మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనుల పూర్తికి లక్ష్యం
- సిఎం చంద్రబాబు అధ్యక్షతన సిఆర్‌డిఎ భేటిలో నిర్ణయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని గ్రామాల్లో ముంపు సమస్య తలెత్తకుండా చూడాలని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సిఆర్‌డిఎ అధికారులపై వత్తిడి పెంచారు. శనివారం తుళ్లూరులో సిఆర్‌డిఎ అధికారులతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల భేటి సందర్భంగా ముంపు సమస్య ప్రస్తావనకు వచ్చింది. ముంపు నివారణకు తక్షణం రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టాలని సోమవారం వెలగపూడి సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఎ 39వ సమావేశంలో చర్చించారు. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రానున్న మూడేళ్లలో రాజధాని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాజధాని గ్రామాల్లో ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని రెండు రోజులక్రితం రాజధానిలో జరిగిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల సూచన మేరకు తక్షణం ముంపు నివారణకు చర్యలు తీసుకుంటున్నట్టు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి ప్రపంచ బ్యాంక్ రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకారం తెలిపిందని, అయితే వరద నివారణా పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆ బ్యాంకు ప్రతినిధులు కోరారని తెలిపారు. పలుచోట్ల రిజర్వాయర్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాజధాని గ్రామాల్లో ముంపునకు కారణమైన కొండవీటి, పాలవాగు, గ్రావిటీ కెనాల్ రిజర్వాయర్లను, నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరు ఉండవల్లి ప్రాంతాల్లో స్టోరేజ్ రిజర్వాయర్లను నెదర్లాండ్ డిజైన్ల ప్రకారం నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. అమరావతి చుట్టూ బైపాస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నా గతంలో నిర్ణయించిన ప్రకారం ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.

అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి 2014-19 మధ్యకాలంలో రూ.41 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచారు. ఇందుకు సంబంధించి రూ.35 వేల కోట్ల విలువైన పనులను 2019కి ముందే ప్రారంభించారు. హైకోర్టు, అసెంబ్లీ భవనాలతో పాటు ప్రధాన రహదారులు,ఇతర రహదారులు, హైకోర్టు జడ్జిలు, మంత్రులు, అధికారుల వసతి గృహాల నిర్మాణాలకు సంబందించిన పలు పనులను చేపట్టారు. గత ప్రభుత్వం మూడు రాజధానులు నినాదాన్ని తెరపైకి తీసుకురావడంతో 2019 డిసెంబరు 17 నుంచి రాజధాని నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అప్పటికే పూర్తి చేసిన పనులకు కూడా బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. గత జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి రాజధాని పనులను పునరుద్ధరించారు. ఈ పాత టెండర్లకు సంబంధించిన పలు ▶ 2లో



నరసరావుపేటలోని పల్నాడు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విఆర్ఎలు

చట్ట విరుద్ధమైన డ్యూటీలను రద్దు చేయాలి

- గుంటూరు, పల్నాడు కలెక్టరేట్‌ల వద్ద విఆర్ఎల ధర్నా
- ఖాళీలను భర్తీ చేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్
- తక్కువ వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన

ప్రజాశక్తి - గుంటూరు, పల్నాడు జిల్లా

విఆర్ఎలకు నిబంధనలకు విరుద్ధంగా విఆర్ఎలకు విధించిన డ్యూటీలు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) రాష్ట్రప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. విఆర్ఎల సమస్యలపై గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టరేట్‌ల వద్ద సోమవారం ధర్నాలు జరిగాయి. గుంటూరులో జెసి భార్గవ్ తేజకు, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి నారదమునికి వినతిపత్రాలు ఇచ్చారు. గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో విఆర్ఎల జీతాల పెంపు, ప్రమోషన్ల అమలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక కష్టాలు తీరుతాయని విఆర్ఎలు ఆశించారని, ఎనిమిదేళ్లుగా జీతాలు పెరగలేదని అన్నారు. రూ.10,500 వేతనం చాలక విఆర్ఎల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన డిఎను వైసిపి ప్రభుత్వం కోతపెట్టిందని, దీనివల్ల ఒక్కొక్కరు రూ.15 వేలు నష్టపోయారని తెలిపారు. రాత్రి సమయాల్లో ఆఫీసుల వద్ద కాపలా కాస్తున్న వారికి ప్రభుత్వం కనీస భద్రత, రక్షణ సౌకర్యాలు కల్పించలేదన్నారు. నైట్ డ్యూటీలు రద్దు చేయాలని మూడు నెలలుగా ముఖ్యమంత్రికి, రెవెన్యూ మంత్రికి వినతి పత్రాలిచ్చినా స్పందించట్లేదని విమర్శించారు. ఇటీవల కాలంలో రైసు మిల్లులు, ఇసుక క్యాంపుల వద్ద కూడా అదనపు డ్యూటీలు వేస్తున్నారని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఏ, అటెండర్, వాచ్మెన్, రికార్డు అసిస్టెంట్, డ్రైవర్ తదితర ఖాళీ పోస్టులు ఏళ్ల తరబడి భర్తీకి నోచుకోలేదని, అర్హులైన విఆర్ఎలకు ప్రమోషన్లు అమలు చేయకపోవడంతో వందలాది మంది ప్రమోషన్ అర్హత వయసును దాటిపోతోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 70 శాతం పోస్టులను విఆర్ఎలకు కేటాయించి, మిగిలిన పోస్టులు భర్తీ చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, నాయకులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, దేవా బిక్షం, నాగేశ్వరావు పాల్గొన్నారు. పల్నాడు కలెక్టరేట్ వద్ద విఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ ▶ 2లో

హైకోర్టు వద్ద ఓటు నమోదు కేంద్రంలో నర్రా శ్రీనివాసరావు, ఇతర నాయకులు

కెఎస్ లక్ష్మణరావును గెలిపించండి

- ఐలు జాతీయ కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు
- హైకోర్టు వద్ద పట్టభద్రుల ఓటు నమోదు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - తుళ్లూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జాతీయ కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు సోమవారం హైకోర్టు వద్ద పట్టభద్రుల ఓటర్ల నమోదును ఆయన ప్రారంభించారు. కెఎస్ లక్ష్మణరావు నిరాడంబరంగా ఉంటూ, ప్రజలతో మమేకమై పని చేస్తారని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా దాని పరిష్కారం కృషి చేస్తారని చెప్పారు. సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన లక్ష్మణరావును ఎమ్మెల్సీగా మరోసారి గెలిపించాలన్నారు. ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మాధవరావు మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు 6వ తేదీతో గడువు ముగుస్తుందని, పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐలు హైకోర్టు కమిటీ కార్యదర్శి రమేష్, నాయకులు కిరణ్, యుటిఎఫ్ నాయకులు యు.రాజశేఖర్, ఎ.శ్రీనివాసరావు, సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.రవి, ఎం.భాగ్యరాజు, నాయకులు వి.వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎస్.రామరాజు, ఎల్.రాధిక పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

తెనాలిలో రౌడీషీటర్ల అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

అకారణంగా ఒకర్ని కొట్టడంతోపాటు కత్తితో పొడవబోయి స్కూటిని తగలబెట్టిన కేసులో రౌడీషీటర్లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ సోమవారం వెల్లడించారు. కాకుమాను ఇంద్రజిత్ వద్ద ఐతానగర్‌కు చెందిన వ్యక్తి పనిచేస్తుంటాడు. గత నెల 28న అతన్ని ద్విచక్ర వాహనంపై ఇంద్రజిత్ దించి వవస్తుండగా ఐతానగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సముద్రాల పవన్, చొక్కా సురేష్ అలియాస్ సుబ్బారెడ్డి అసభ్యంగా మాట్లాడారు. అయినా ఇంద్రజిత్ పట్టించుకోలేదు. డాంగే వారివీధి వద్దకు వచ్చే సరికి ఇంద్రజిత్‌పై దాడికి పాల్పడ్డారు. ఇటుకరాయితో కొట్టి, కత్తితో పొడవడానికి ప్రయత్నించగా అతన్ని ఇంద్రజిత్ నెట్టివేసి తప్పించుకున్నాడు. అనంతరం స్నేహితుని సహాయంతో తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స ▶ 2లో

గుంటూరు కలెక్టరేట్ ఎదుట విఆర్ఎల ధర్నాలో ఉమామహేశ్వరరావు ఇతర నాయకులు

ఆర్ఐ సస్పెండ్

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) ఆరే సాంబశివరావును అవినీతి ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు జారీ విషయంలో ఆర్ఐ అవినీతికి పాల్పడుతున్నారని స్థానిక ప్రజలు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన విచారణకు ఆదేశించారు. ఆరోపణలు వాస్తవమని తేలడంతో ఆర్ఐతోపాటు ఆయనకు సహకరించిన మరో ఉద్యోగిని సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

ముగిసిన బాస్కెట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

క్రీడలు మానసిక పునరుత్తేజానికి, శరీర దారుఢ్యానికి దోహదం చేస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ బాలబాలికల టోర్నమెంట్ సోమవారం ముగిసింది. విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. క్రీడల్లో క్రీడా స్ఫూర్తి అత్యంత అవసరమన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు నాయకత్వ లక్షణాలు అలవడతాయని చెప్పారు. కార్యక్రమంలో వాగ్దేవి కళాశాలల కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, భవన కళాశాల డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, కృష్ణవేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, మాస్టర్ సురేష్, ఛాంబర్ అధ్యక్షులు వనమా శివ, నాయకులు గడ్డిపర్తి రమేష్ పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువుతోనే కటుంబాలు అభివృద్ధి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ : ఏ కుంటుంబంలోనైతే చదువుకున్న ఆడపిల్లలు వుంటారో ఆ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.బుల్లిబాబు అన్నారు. మాచర్ల పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం నందు సోమవారం హెల్ప్ ఫౌండేషన్ (సత్తనపల్లి) ఆధ్వర్యంలో బాలికల విద్య - ఆటంకాలు అనే అంశంపై ప్రిన్సిపల్ కవిత అధ్యక్షతన అవగాహన కల్పించారు. బుల్లిబాబు మాట్లాడుతూ పేదరికం, చదువు పట్ల ఆసక్తి లేకపోవడం, చదువు విలువ తెలియక పోవడం, కుటుంబాలలో విద్యావంతులు లేకపోవడం, ఆడపిల్లలకు చిన్న వయసులో వివాహాలు చేయడం తదితర కారణాలతో ఆడపిల్లల చదువుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. విద్యావంతులున్న కుటుంబాల్లోనే ఉద్యోగస్తులు ఉంటారని అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువు ఒక్కటే సమగ్ర ప్రగతికి చిహ్నామన్నారు. కార్యక్రమంలో వి.మరనాత, యేసయ్య పాల్గొన్నారు.

విద్యార్థిని పట్ల ఆటో డ్రైవర్ అసభ్య ప్రవర్తన

ప్రజాశక్తి- మాచర్ల : కాలేజి విద్యార్థిని పట్ల ఆటోడ్రైవర్ అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన సోమవారం పట్టణంలో చోటుచేసుకుంది. ఆటో ఎక్కిన విద్యార్థినిని పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ కె.వెంకట నాగగోపి ఊరు బయటకు తీసుకువెళ్లి అసభ్యంగా ప్రవర్తించడంతో ఆ విద్యార్థిని ఆటోలో నుంచి దూకి పొలాల్లో పనిచేసే వారి వద్దకు కేకలు పెట్టుకుంటూ వెళ్లారు. పనిచేసే వారు ఆమెకు అండగా నిలబడడంతో ఆటో డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. విద్యార్థిని ఫిర్యాదు మేరకు పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. నిందితుణ్ణి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

రక్షణ కోసం ఎస్పీని ఆశ్రయించిన ప్రేమజంట

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేటలోని పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 72 ఫిర్యాదులలో వచ్చాయి. వీటిల్లో కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు ఉండగా వాటి పరిష్కారానికి అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఇదిలా ఉండగా చిన్నతనం నుండి కలిసి చదువుకున్న తాము ప్రేమించుకున్నామని, అయితే సామాజిక తరగతులు వేరు కావడంతో పెళ్లికి పెద్దలు అంగీకరించలేదని దీంతో తామే రాజుపాలెం మండలం దేవరంపాడు ఆలయంలో ఆదివారం వివాహం చేసుకున్నామని పిడుగురాళ్లకు చెందిన ప్రేమజంట ఎస్పీని ఆశ్రయించింది. పెద్దల నుండి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరారు.

ఆత్మహత్య కథనాలపై ఎస్పీ అగ్రహం

పోలీసులు చిత్రహింసలు పెట్టడం వల్లే కారంపూడి మండలం కాచవరానికి చెందిన చిలకల వెంగళరెడ్డి ఆత్మహత్యపై సామాజిక మాధ్యమాలతోపాటు మీడియాలో వస్తున్న కథనాలపై పల్నాడు ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అది అవాస్తవమన్నారు. పురుగు మందు తాగి చనిపోయినట్లు అతని బంధువులు చెబుతున్నారని పోస్టుమార్టం నివేదికలో నిజానిజాలు బయటకు వస్తాయని అన్నారు. ఈలోగానే అసత్యాల ప్రచారం సరికాదన్నారు.

పీకల్లోతు అప్పులు.. రూ.10 కోట్ల పన్ను బకాయిలు

మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

మున్సిపాల్టీ పీకల్లోతు అప్పుల్లో ఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. విద్యుత్ బకాయిలు రూ.7 కోట్లు, మెటీరియల్ సరఫరా చేసిన వారికి రూ.2.90 కోట్లు చెల్లించాల్సి ఉందని చెప్పారు. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమన్నారు. సోమవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్మన్ పోలూరి నరసింహారావు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆస్తి పన్ను, నీటి పన్ను రూపంలో రూ.10 కోట్ల రావాల్సి ఉందని, వసూలుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తమ వార్డుల్లో మురుగు తొలగించటం లేదని పలువురు కౌన్సిలర్లు చెప్పారు. తాగునీటి సరఫరా సరిగా లేదన్నారు. సచివాలయ సిబ్బందితో పనులన్నీ చేయించుకోవాలని, వార్డుల్లో కౌన్సిలర్లే పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. కౌన్సిలర్ గట్ల అరుణకుమారి మాట్లాడుతూ తమ వార్డులో

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పక్కన చైర్మన్

దొంగతనాలు జరుగుతున్నాయని, తన ఇంటిలో కూడ గ్యాస్ సిలెండర్ దొంగిలించారని చెప్పారు. పోలీసులతో గస్తీ సక్రమంగా చేయించాలన్నారు. మార్కెట్ యార్డు వద్ద అపరిశుభ్రంగా ఉందన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ రూ.4 కోట్లతో మార్కెట్ యార్డు వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలున్నట్లు చెప్పారు. డ్రెయినేజీ, జంగిల్ క్లియరెన్స్‌పై మాట్లాడారు. రూ.80 కోట్లతో బుగ్గవాగు తాగునీటి స్కీమ్ మంజూరైందన్నారు. శ్రీశైలం జంక్షన్ నుండి రాయవరం జంక్షన్ వరకు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కౌన్సిలర్ సుభాని మాట్లాడుతూ ఇటీవల బేకరీలు, రెస్టారెంట్స్ తదితర వాటిపై దాడులు చేస్తే అనేక అక్రమాలు వెలుగు చూశాయన్నారు. వాటిని కొనసాగించి ప్రజలకు మంచి ఆహారం అందేలా చూడలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఖరారైన టెండర్ల అంశంలో పనులు ప్రారంభం కాకపోవటంతో పలు వర్క్సును రద్దు చేశారు. సమావేశంలో కమిషనర్ వేణుబాబు, డిఇ సుభాని, టిపిఎస్ నాగేశ్వరరావు, సిబ్బంది శ్రీకాంత్, వెంగయ్య పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లను పథకాన్ని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఆస్పత్రి స్టోర్ రూమ్‌లో కోడెల విగ్రహంపై వివాదం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహం సోమవారం ఏరియా వైద్యశాలలోని స్టోర్ రూమ్‌లో దర్శనమిచ్చింది. చిత్తు కాగితాలు, విరిగిన ఫర్నిచర్ మధ్యలో విగ్రహాన్ని చూసిన అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితికి కారకులెవరంటూ వైద్యశాల అధికారులను నిలదీశారు. కొల్లి ఆంజనేయులు, బోండాల బుజ్జి, మల్లేశ్వరరావు, పచ్చవ నరేంద్ర, సైదా, ఉప్పుటూరి అనిల్ కుమార్, షేక్. యూసుఫ్, షేక్ షరీఫ్ తదితరులు కొద్దిసేపు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండాది రవి మాట్లాడుతూ కోడెల శివప్రసాదరావు 5వ వర్ధంతి సందర్భంగాఅభిమానులు సెప్టెంబర్ 16న విగ్రహాన్ని జిల్లా ఏరియా వైద్యశాలలో ప్రతిష్టించేందుకు ప్రయత్నించినా అనుమతులు లేకపోవడంతో ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశామని చెప్పారు. విగ్రహాన్ని ఇటీవల హాస్పిటల్‌లో ఔట్సోర్సింగ్ విధానం ద్వారా పనిచేస్తున్న వైసిపి కార్యకర్తలు తొలగించారని ఆరోపించారు. అప్పటినుంచి విగ్రహం ఎక్కడుందో చూపించాలని అధికారులను అడుగుతున్నా చెప్పలేదని, సోమవారం హాస్పిటల్ సిబ్బందిని నిలదీయడంతో చూపించారని చెప్పారు. విగ్రహం కొంత ధ్వంసమైందన్నారు. ఎమ్మెల్యే తీయమంటేనే తీశామని ఆస్పతి సూపరింటెండెంట్ మంత్రునాయక్ చెబుతున్నారని అన్నారు.

స్పందించిన ఇన్‌ఛార్జి మంత్రి

ఈ ఘటనపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. కోడెల అభిమానులు సంయమనం పాటించాలని, త్వరలో విగ్రహాన్ని వైభవంగా ఆవిష్కరించుకుందామని ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

చట్ట విరుద్ధమైన డ్యూటీలను రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించకపోగా అదనపు పని భారం మోపుతున్నారని అన్నారు. తహశీల్దార్ కార్యాలయాలకు కాపలాగా రాత్రి విధులు, ఆర్డీవో కార్యాలయాలలో అటెండర్‌గా ఉపయోగించటం, ఇసుక నిల్వ కేంద్రాల వద్ద రేయింబవళ్లు డ్యూటీలు నిబంధనలకు విరుద్ధంగా వేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 18న మంగళగిరిలోని సిసిఎల్ఎ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని చెప్పారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలన్నారు. ధర్నాలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందరాజు, నాయకులు సంజీవరావు, సుబ్బారావు, దైవసహాయం, శ్రీను, ఆనంద్ పాల్గొన్నారు.

రాజధానిలో శాశ్వత ముంపు నివారణ

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలను పరిష్కరించేందుకు పనులు తిరిగి పునరుద్ధరించేందుకు వీలుగా జులై 24న సాంకేతిక నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశారు. 23 పాయింట్లతో గతనెల 29న ఈ కమిటీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందచేశారు. ఈ నివేదికపై సిఆర్‌డిఎ సమావేశంలో చర్చించారు. కమిటీ సిఫార్సుల మేరకు పాత టెండర్లను అన్నింటినీ రద్దు చేసి నూతన టెండర్లను పిలవాలని నిర్ణయించారు. హైకోర్టు, అసెంబ్లీ భవనాలు మినహా మిగతా పనులకు డిసెంబరు 31లోపు టెండర్లను పిలవనున్నారు. హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరిలోపు నూతన టెండర్లను పిలవాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మున్సిపల్ మంత్రి పి.నారాయణతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మున్సిపల్ పరిపాలన శాఖ అనిల్‌కుమార్ సింఘాల్, సిఆర్‌డిఎ కమిషనర్ కె.భాస్కర్, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ లక్ష్మీ పార్ధసారధి పాల్గొన్నారు.

కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు వాగ్దేవి విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ అండర్-19 జిల్లాస్థాయి పోటీలు గత నెల 25న బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించగా తమ కళాశాల విద్యార్థులు 9 మంది పాల్గొన్నారని వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. పాల్గొన్నవారిలో బోయిన గోపి, వలమల శివరాం, కొండ ప్రతాప్, బడిశె మారుతి కుమార్ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు ఈనెల 6, 7, 8 తేదీల్లో నెల్లూరు జిల్లా కావలిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు ప్రాతినిధ్య

వహిస్తారని చెప్పారు. ఎంపికైన వారిని వీరిని కళాశాల సెక్రటరీ - కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, పివి అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్, హాకీ పోటీలకు మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : సత్తెనపల్లి మండలం నందిగామ జెడ్‌పి పాఠశాలలో సోమవారం జరిగిన అండర్-19 ఫెన్సింగ్ పోటీల్లో తెనాలిలోని శ్రీ రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి విద్యార్థి పెనుమూడి బ్యూల ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి హెచ్‌ఎం చిలకా సుందరరావు తెలిపారు. 9వ తరగతి విద్యార్థి షేక్ హనీఫ్, 8వ తరగతి విద్యార్థి షేక్ రియాజ్‌లు కూడా రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యారన్నారు. కర్నూలులో జరగబోయే రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్, కాకినాడలో జరిగే హాకీ పోటీలలో తమ పాటశాల నుంచి పలువురు విద్యార్థులు పాల్గొంటారని పిఇటిలు టి.ప్రసాద కుమారి, కొడాలి గోవర్ధన తెలిపారు. ఎంపికైన వారిని అభినందించారు.

వేగంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : 44వ డివిజన్‌లో రూ.1.63 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్లా మాధవి సోమవారం శంకుస్థాపన చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. కొరిటెపాడు గాంధీ విగ్రహం వద్ద నుండి చాగంటి సాంబిరెడ్డి వీధి వరకు 250 మీటర్లు సిసి రోడ్డు, యూజిడి పనులు,సైడ్ కాలువల పనులు రూ.90 లక్షలు కేటాయించామన్నారు. కరణం వారి వీధిలో 300 మీటర్ల సిసి రోడ్డు, యూజిడి పనులు,సైడ్ కాలువల పనులు రూ.73 లక్షలు మంజూరు చేసినట్టు చెప్పారు. వై.శ్రీనివాస్‌రావు, పవన్ వెంకి, కె.రాజా, బాజీ, మ్యాని, కె.హనుమంతరావు, ఇ.వరప్రసాద్ పాల్గొన్నారు.

తెనాలిలో రౌడీషీటర్ల అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

కోసం చేరాడు. తరువాత ఇంద్రజిత్‌ను సముద్రాల పవన్ కుమార్ బెదిరించి స్కూటీని తీసుకున్నాడు. చొక్కా సురేష్ ద్వారా ఐతానగర్‌లోని వైవిఆర్ కాలనీ చివర పొలాల వద్ద తగలపెట్టారు. ఇంద్రజిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన తెనాలి టూటౌన్ పోలీసులు ఇద్దరు నిందితులను సోమవారం అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు పవన్ కుమార్ కొంతకాలం నుండి హైదరాబాద్‌లో నివసిస్తూ సుమారు 10 రోజుల క్రితం తెనాలి వచ్చాడు. 'నువ్వు ఇక్కడ లేకపోయే సరికి మనమంటే ఎవరికీ భయం లేదు.. ఎవరూ మనల్ని పట్టించుకోవడం లేదు.. అందుకు మనం ఏదో ఒకటి చేయాలి.. అని పవన్‌కుమార్‌తో అతని అనుచరుడైన చొక్కా సురేష్ అనడంతో వారి ఉనికిని చాటుకోవడం కోసం ఈ దాడికి పాల్పడినట్లు విచారణలో తేలిందని ఎస్పీ చెప్పారు. పవన్ కుమార్ ఐదు హత్య కేసులు రెండు హత్యాయత్నం కేసులు, పలు కొట్లాల కేసుల్లో నిందితుడని, అతనిపై 2013 నుండి రౌడీషీట్ ఉందని ఎస్పీ తెలిపారు.

పింఛను సొమ్ముతో ఉడాయించినట్లు ఫిర్యాదు

ప్రజాశక్తి – ప్రత్తిపాడు : పింఛన్ల సొమ్ముతో గొట్టి పాడు పంచాయతీ జూని యర్ అసిస్టెంట్ ఉడయించినట్లు అధికారులు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన సంఘటన ప్రత్తిపాడు మండ లంలో చోటు చేసుకుంది. నవంబర్ 1వ తేదీన ఎన్టీఆర్ పింఛన్ భరోసా పంపిణీ కార్యక్రమంలో భాగంగా గొట్టిపాడు సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది కి గ్రామంలోని కొంత భాగం అప్పగించారు. అయితే నవంబర్ ఒకటవ తేదీన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ లో భాగంగా పంచాయతీ జూనియర్ అసిస్టెంట్‌కి కొన్ని ప్రాంతాల్లో పంపిణీ చేయాల్సిన రూ.72వేలు పంచకుండ పోన్ స్విచ్ ఆఫ్ చేసుకోవడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాణయ్య వెంటనే మండల అభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేయగా ఆయన పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. అనంతరం సోమవారం విధులకు హాజరైన జూనియర్ అసిస్టెంట్‌ను కార్యదర్శి వివరణ కోరగా ఒకటవ తేదీన పెన్షన్ పంచగా మిగిలిన సొమ్మును డబ్బులు సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ మంగతాయారు కి ఇచ్చినట్లు తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్ మాత్రం ఒకటవ తేదీన జూనియర్ అసిస్టెంట్ పెన్షన్ పంచలేదని, రెండవ తేదీన తనకు ఇచ్చినట్లు మంగతాయారు తెలిపినట్లు కార్యదర్శి రమణయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన పెన్షన్ పంపిణీ మండల స్థాయి అధికా రులు పర్యవేక్షణ లేక అభాసుపాలవడం, యంత్రాం గం మొత్తం గోప్యంగా ఉంచడం నాలుగు రోజుల తర్వాత విష యం బయటికి రావడంతో మండలంలో చర్చనీయంగా మారింది.

బొమ్మరాజుపల్లి వెల్ఫేర్ అసిస్టెంట్ అరెస్ట్

ప్రజాశక్తి–ఈపూరు

పింఛను సొమ్ముతో పరారైన బొమ్మరాజుపల్లి గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ బి గోవర్ధన్ ను నాగార్జున తండా సమీపంలో సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎం ఉమామహేశ్వరరావు తెలిపారు. అతని వద్ద నుండి రూ.1,22,500 రికవరీ చేశామన్నారు. నిందితుడిని నరసరావుపేట పిడిఎం కోర్టులో హాజరు పరచగా ఈ నెల 15 వరకు రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు. ఈనెల 1వ తేదీన వెల్ఫేర్ అసిస్టెంట్ బి గోవర్ధన్ లబ్ధిదారులకు పింఛన్ నగదును కొంతమందికి పంపిణీ చేసి అనంతరం మిగిలిన నగదు రూ .1.76 లక్షలతో పరారవ్వగా ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈక్రమంలో సోమవారం అరెస్టు చేశారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల జంక్షన్లో సోమవారం జరిగిన ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి తీవ్ర గాయాలు అతను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. గుర్తుతెలియని వ్యక్తిగా పోలీసులు కేసు నమోదు చేశారు. సుమారు 50 సంవత్సరాలు వయస్సు కలిగి, కాకి కలరు టీ షర్టు, గళ్ళ ప్యాంటు ధరించి ఉన్నా డని, మృతుని వివరాలు తెలిసినవారు మేడికొండ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని మేడికొండూరు పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్ నెంబర్‌లో 7382926728 సంప్రదించాలని తెలిపారు.

పిఎం ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి–గుంటూరు

జిల్లాలో పీఎంఎవై ద్వారా హౌసింగ్ లేఅవుట్లలో, సొంత స్థలాలలో మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం అయ్యేలా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎంఅవాస్ యోజన గ్రామీణ్, అర్బన్‌లో మంజూరు చేసిన ఇళ్లు 2024 డిసెంబరు 31 నాటికి పూర్తి అయ్యేలా ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితంగా అధిగమించేలా చర్యలు తీసుకోవా లన్నారు. రూఫ్ లెవల్‌లో ఉన్న ఇళ్ళ పూర్తి అయ్యేలా, స్టేజ్ అప్డేషన్ సక్రమంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ జరగాలన్నారు. లక్ష్యాలను అధిగమించట ంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటా మన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సక్షం పథకం ద్వారా మంజూరు చేసిన పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. పోషక్ వాటిక, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు పనులు ప్రారంభించాలన్నారు. జిల్లాలో విద్యార్థులకు అపార్ ఐడీల ప్రక్రియ వేగవంతం చేయాలని, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థల్లో ప్రత్యేక దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికీ ఆధార్ అనుసంధానం కాని బ్యాంకు ఖాతాలకు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సచివాలయ ఉద్యోగులు బ్యాంకుల ద్వారా అనుధాన ప్రక్రియను నిర్వహించే చర్యలు తీసుకోవాలన్నారు. పల్లె పండుగలో ఉపాధి హామీ పథకంలో మంజూరు చేసిన సీసీ రోడ్లు, సైడు కాల్వల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా పంట కుంటలు, పశువుల పాకల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాద్, సీపీఓ శేషశ్రీ, డ్వామా పీడీ శ్రీనివాసులు, జిల్లా మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి, జిల్లా సహకారశాఖ అధికారి వీరాచారి, విభిన్న ప్రతిభావంతులు శాఖ ఏడీ సువార్త పాల్గొన్నారు.

క్వారీలో జారిపడి కార్మికుడు మృతి

ప్రజాశక్తి – మేడికొండూరు

క్రషర్‌లో పనిచేస్తున్న కార్మికుడు సమీపంలోని క్వారీకి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని పేరేచర్ల క్వారీలో సోమవారం జరిగింది. తమిళనాడు రాష్ట్రానికి చెందిన కృష్ణమణి (49) రెండు దశాబ్దాల క్రితం జీవనోపాధి కోసం క్రషర్ లో పని చేసేందుకు కుటుంబంతో వలస వచ్చాడు. స్థానికంగా పేరేచర్ల లోని ఒక క్రషర్‌లో పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే క్రషర్‌లో పని చేస్తూ సమీపంలోని క్వారీ దగ్గరికి వెళ్లి కొండపైకి ఎక్కాడు. కిందకు దిగే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి పోవడంతో కింద ఉన్న బండ రాయి తగిలి తీవ్ర గాయాల య్యాయి. తోటి కార్మికులు అతని వైద్య చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి కృష్ణమణి మృతి చెందాడు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతుని కుమారుడు మణి పృథ్వీరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడికొండూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆక్రమణలు పునరావృతమైతే కార్యదర్శులదే బాధ్యత : కమిషనర్

ప్రజాశక్తి–గుంటూరు : రోడ్లు, డ్రైన్ల మీద ఆక్రమణలను తొలగించాలని, ఆక్రమణలు పునరావృతమైతే సంబంధిత వార్డు సచివాలయ ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులదే భాధ్యత అని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ అమరావతి రోడ్డులో ఆక్రమణల తొలగింపు, కంపోస్ట్ యార్డ్‌లో వ్యర్థాల తరలింపు, ఏబిసి సెంటర్‌లో వీధి కుక్కల ఆపరేషన్లు, అందుకు తగిన ఏర్పాట్లను పరిశీలించితీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.తొలుత అమరావతి రోడ్‌లో పర్యటించి, ఆక్రమణల తొలగింపులో ఎక్కడా రాజీ పడవద్దని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఏసిపి రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి రోడ్డులో అక్రమణల తొలగింపును పరిశీలిస్తున్న కమిషనర్

ముగ్గురోడ్డులో గంజాయి బ్యాచ్ దాడి

ప్రజాశక్తి – తాడేపల్లి : తాడేపల్లి ముగ్గురోడ్డులో గంజాయి బ్యాచ్ ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రాత్రి తాడేపల్లి ముగ్గురోడ్డులో కొంతమంది గంజాయి సేవించి గొడవలకు పాల్పడుతున్నారని స్థానికులు తెలిపారు. ముగ్గురోడ్డుకి చెందిన రాజేష్ అనే వ్యక్తిని కొంత మంది గంజాయి బ్యాచ్ దాడి చేశారు. ఈ దాడిలో రాజేష్ కి ముక్కు మీద తీవ్ర గాయం ఐయ్యింది. యువకులను రక్తాలు కారే విధంగా కొట్టి పారిపోయారు. స్థానిక యువకులను గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు చేస్తున్నారని వీరి వలన మాపిల్లల భవిష్యత్తు అంధకారంగా మారె పరిస్థితి ఉందని మా పిల్లలను, మా కుటుంబాలను,మా ప్రాంతాన్ని ఈ గంజాయి బ్యాచ్ ఆగడాల నుండి కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం మాదల గ్రామానికి చెందిన గోగుల సాంబశివరావు తండ్రి వీరరాఘవులు లకు సంబంధించిన వ్యవసాయ భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన. సర్వే నెం.284 య. 1.651/2 సెంట్ల వ్యవసాయ భూమికి సంబంధించిన దస్తావేజు నెంబర్ 5267/ 2006 గల ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. మాదల నుండి ముప్పాళ్ళ ద్విచక్ర వాహనం పై వెళు తుండగా మార్గమధ్యంలో పోయినవి.దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు. స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
గోగుల సాంబశివరావు
తండ్రి వీరరాఘవులు
మాదల, ముప్పాళ్ళ మండలం
పల్నాడు జిల్లా. సెల్ నెం.9963994616

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. No. 963/2024 in O.S. No. 153/2024

బిట్వీన్ :
దండా బ్రహ్మయ్య .... పిటీషనర్ / వాది
వర్సెస్
చేవూరి సంపూర్ణ కుమారి, వగైరాలు
.... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

నోటీసు

To,
D1) చేవూరి సంపూర్ణకుమారి భర్త : లేట్ చేవూరి హరిప్రసాద్, డోర్ నెం. 25-269/1, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా.
D3) చేవూరి కోటేశ్వర కుమార్, తండ్రి : లేట్ చేవూరి హరిప్రసాద్, డోర్ నెం. 25-269/1, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా.
D4) చేవూరి మోహన మురళీకృష్ణ, తండ్రి : లేట్ చేవూరి హరిప్రసాద్, డోర్ నెం. 25-269/1, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలోని I.A. No. 963/2024లో మీరు రెస్పాండెంట్లు అయివున్నారు. సదరు I.A. No. 963/2024 లో మీకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తమై, పేపరు నోటీసుకు ఆర్డరు వేసినారు. సదరు వాయిదాలోని I.A. No. 963/2024 మీకు నోటీసు నిమిత్తమై ది. 11-11-2024కి వాయిదా వేసినారు. సదరు తేదీనమీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ ది. 11-11-2024వ తేదీన ఉదయం 10-00 గం.లకు హాజరై మీ వాదన ఏమైనా వుంటే శ్రీ కోర్టు వారికి తెలియజేసు కొనవలెను. అలా చేయని యెడల సదరు I.A. No. 963/2024ని మీ పరోక్షమున తీర్మానించగలరని తెలియజేయటమైనది.

వాయిదాతేదీ : 11-11-2024
స్థలం: చిలకలూరిపేట,
తేదీ : 03-11-2024

ఇట్లు
ఎస్.సుధాకర్‌రెడ్డి,
అడ్వకేట్, చిలకలూరిపేట.
సెల్ నెం : 9490897827.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
O.S. No. 153/2024

బిట్వీన్ :
దండా బ్రహ్మయ్య .... వాది
వర్సెస్
చేవూరి సంపూర్ణ కుమారి, వగైరా .... ప్రతివాదులు

నోటీసు

To,
D1) చేవూరి సంపూర్ణకుమారి భర్త : లేట్ చేవూరి హరిప్రసాద్, డోర్ నెం. 25-269/1, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా.
D3) చేవూరి కోటేశ్వర కుమార్, తండ్రి : లేట్ చేవూరి హరిప్రసాద్, డోర్ నెం. 25-269/1, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా.
D4) చేవూరి మోహన మురళీకృష్ణ, తండ్రి : లేట్ చేవూరి హరిప్రసాద్, డోర్ నెం. 25-269/1, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో మీరు ప్రతివాదులు అయివున్నారు. సదరుదావాలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు శ్రీ కోర్టువారు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు కోర్టువారు మీకు నోటీసు నిమిత్తమైన పేపరు నోటీసుకు ఆర్డరు వేసినారు. సదరు దావా మీకు నోటీసు నిమిత్తమై ది. 11-11-2024కి వాయిదావేసినారు. సదరు తేదీన మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ వాదన ఏమైనా వుంటే శ్రీ కోరుట్వారికి తెలియజేసు కొనగలరు. అలా చేయని యెడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియ జేయటమైనది..

వాయిదాతేదీ : 11-11-2024
స్థలం: చిలకలూరిపేట,
తేదీ : 03-11-2024

ఇట్లు
ఎస్.సుధాకర్‌రెడ్డి,
అడ్వకేట్, చిలకలూరిపేట.
సెల్ నెం : 9490897827.

Notice
IN THE COURT OF THE HONBLE ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: TENALI
I.A.No.315/2024 in OS No:314/ 2015

Between:
Karlapudi Uday Kiran Rani & Another
...Petitioners/Plaintiffs
And
Karlapudi Vinay(Died) & Others…
... Respondents/Defendants

To.
R-6: Nathala Bharathi,
W/o.Late Yohan, D.No.5-92
R-7: Kocherla Ranjit,
S/o.Yesobu, D.No.5-122,
R-8: Shaik Karimulla,
S/o.Sk.Run Hussain, D.No.5-122,
All are R/o. Doppalapudi(Vil), Ponnur(Md), Guntur Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.315/2024 పిటీషనులో 6 నుండి 8వ రెస్పాండెంట్లు/ ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:07-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:07-11-2024

పరిశా రవీంద్ర బాబు,
కటారి శ్రీనివాసరావు,
చిట్టా శారద,
పిటీషనరు/వాదులు తరపు అడ్వకేట్స్,
తెనాలి, గుంటూరు జిల్లా,
సెల్:9848356442

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు.
-1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు. - బ్రాంచ్ ఆఫీస్ : రేపల్లె.
-బ్లాక్ నెం.21, #21-241,1st ఫ్లోర్, రూరల్ పోలీస్‌స్టేషన్‌రోడ్, వినాయకుడి గుడి దగ్గర, చిలకలూరిపేట-522616. ఫోన్ :9100202258

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 290.83 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు :డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాలోనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Mahesh-Cell : 80088 12798

ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది

మొగిలి. శేషగిరి రావు S/o ఎమ్.సాంబశివ రావు అను నేను డోర్ నెంబర్:94-20-1505/1, రెవెన్యూ వార్డు నెంబర్ 40, ఏ.టీ.అగ్రహారం, 20వ లైన్, గుంటూరు నగరం, గుంటూరు జిల్లా-522004 నందు నివాసం ఉంటున్నాను. నేను గత సంవత్సరం అనగా ది.05-10-2023 న ఏ.టీ.అగ్రహారం, 20 వ లైను నుండీ శ్యామలా నగర్ నాలుగవ లైన్ నియో మేగ్నఫీక్ అపార్ట్మెంట్ , ఫ్లాట్ నెంబర్ 502 కు మారే క్రమంలో **నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ B5599524** ను పోగొట్టుకున్నాను. నేను ఎంత వెతికినా కనుబడలేదు. నేను ఈ పాస్‌పోర్ట్ నెంబర్ B5599524 ని హైదరాబాద్ కార్యాలయం నుండి 11-07-2001 న పొందియున్నాను. ఎవరికైనా నా పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామా కు తెలియపరచవలెను లేదా క్రింద తెలియజేసిన మొబైల్ నెంబర్ కు తెలియజేయ గలరు.

ఇట్లు
మొగిలి.శేషగిరి రావు
S/o ఎమ్.సాంబశివ రావు
మొబైల్ నెంబర్ : 9490188955.

వేధింపులతో తొలగింపులపై యానిమేటర్ల ఫిర్యాదు

కోర్టు ఉత్తర్వులిచ్చినా విధుల్లోకి తీసుకోవడం లేదు

రాజకీయ వేధింపులలో భాగంగా తమను అక్రమంగా తొలగించారని, దీనిపై కోర్టును ఆశ్రయించామని కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని బెల్లంకొండ మండలానికి చెందిన పలువురు వీవోఏలు (యానిమేటర్లు) తెలిపారు. గ్రామ సమైక్యలు సైతం తమకే మద్దతుగా ఉన్నాయని, అయినా ఎపిఎం ఉషశ్రీ, సిసిలు సైదా, బ్రహ్మం కోర్టు తీర్పును ధిక్కరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్ల నుండి విధులు నిర్వహిస్తున్న వారిని అక్రమంగా తొలగించడం సరికాదన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాగరాణి, రమాదేవి, వెంకటలక్ష్మి, లక్ష్మి, శ్రీలీల ఉన్నారు.

కరెంటు సమస్య చెబితే తిడుతున్న ఎఇ

మండల కేంద్రమైన నకరికల్లులోని ఇందిరమ్మ కాలనీ (ఎస్సీ కాలని)లో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంతో 5 నెలలుగా విద్యుత్ సరఫరాలో సమస్యలు వస్తున్నాయని దీనిపై ఎఇ డి.నాగసురేష్‌ను సంప్రదించగా కులం పేరిట దూషించారని కాలనీకి చెందిన వికలాంగుడు చింతపల్లి రాజు ఫిర్యాదు చేశారు. బిల్లులు చెల్లించకుండా అప్పనంగా కరెంటు వాడుకుంటున్నారంటూ చులకన భావంతో ఎఇ మాట్లాడుతున్నాడని చెప్పారు. విద్యుత్ సరఫరాలో లోపాల వల్ల 40 ఇళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధమయ్యాయని చెప్పారు. వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే రైతులు, ఇతర ప్రజలపైనా దురుసుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఎఇ సురేష్‌బాబుపై గతంలో అవినీతి, దురుసు ప్రవర్తన కారణంగా సస్పెండ్ కూడా అయ్యారని, అయినా ప్రవర్తన మారడం లేదని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం రైతుల నుండి అక్రమంగా డబ్బులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పల్నాడు కలెక్టర్ గ్రీవెన్స్‌కు 70 వినతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చే ప్రతి ఫిర్యాదునూ పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి 70 వినతులను కలెక్టర్‌తోపాటు జెసి సూరజ్ స్వీకరించారు.

మంచానికే పరితమైన కొడుక్కు పింఛను చాలడం లేదు

తన 24 ఏళ్ల కుమారుడైన మణికంఠకు రెండేళ్ల వయస్సు నుండీ పోలియోతో మంచానికి పరిమితమయ్యాడని, ఇంటివద్ద ఒకరు ప్రత్యేకంగా ఉండి సపర్యలు చేయాల్సి వస్తోందని సత్తెనపల్లికి చెందిన కుంచనపల్లి శ్రీనివాసరావు చెప్పారు. కుమారుని కోసం ఒకరు పనికి వెళ్లకుండా ఉండడం వల్ల కుటుంబ పోషణ కష్టంగా ఉందని, ప్రభుత్వం ఇస్తున్న రూ.6 వేల పింఛను చాలడం లేదని అన్నారు. మంచానికే పరిమితమైన కుమారునికి రూ.15 వేల పింఛను ఇప్పించాలని కోరారు.

వారికి భారం కాను.. సాయం చేయండి..

అనారోగ్యంతో తల్లిదండ్రులు చనిపోయారని, అమ్మమ్మ తాతయ్యల వద్ద ఆశ్రయం పొందుతూ 10వ తరగతి వరకు పూర్తి చేసిన తనకు రెండేళ్ల ఏళ్ల క్రితం పక్షవాతం రావడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారిందని వెల్దుర్తికి చెందిన మన్యం సురేష్ వాపోయారు. వృద్ధులైన అమ్మమ్మ తాతయ్యలకు భారం కాకుండా సొంతంగా బతకాలని ఉందని, పింఛనుతోపాటు ఇంటిస్థలం, చిన్న ఉద్యోగం ఏదైనా ఇప్పించాలని కోరారు. పక్షవాతం రావడంతో నెలకు రూ.7 వేలు ముందులకే ఖర్చవుతున్నాయని, దీనిపై గత జెసికి విన్నవించగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పరంగా నెలనెలా మందులు ఇప్పిస్తున్నారని తెలిపారు.

సోదరుడే పొలం కాజేశాడు

1.75 ఎకరం భూమిలో అరెకరాన్ని రెవిన్యూ అధికారులను అడ్డం పెట్టుకుని సోదరుడే కాజేశాడని చిలకలూరిపేట మండలం గంగన్నపాలేనికి చెందిన గుర్రం పద్మశేఖర్ ఫిర్యాదు చేశారు. అన్యాయంపై అన్ని ఆధారాలతో కోర్టును ఆశ్రయించగా తనకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, కోర్టు ఉత్తర్వులు ప్రకారం తన పేరిట వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయాల్సిన రెవెన్యూ అధికారులు తాత్సారం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

భూమిపై పూర్తి హక్కులు కల్పించండి

40 ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్న 2.50 ఎకరాలకు 25 ఏళ్ల క్రితం పట్టా మంజూరు చేశారని, భూమికి సమీపంలో ఉన్న మరో 2.50 ఎకరాలకు పట్టా భూమి కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నామని దుర్గి మండలం ముటుకూరుకు చెందిన బత్తుల పిచ్చమ్మ తెలిపారు. ఈ భూమిపై తమకు పూర్తి హక్కులు కల్పించి బ్యాంకులో రుణం పొందేందుకు హక్కు కల్పించాలని విన్నవించారు.

శంకరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు

బొల్లు శంకరరావుకు ఘన నివాళులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండలంలోని బొప్పూడికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు బొల్లు శంకరరావు ఇటీవల మరణించిన నేపథ్యంలో సంస్మరణ కార్యక్రమాన్ని ఆయన పెద్ద కుమార్తె విజయ గౌతమి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త టి.రాజారమేష్ తదితరులు శంకరరావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు పి.సుబ్బారావు, ఎన్.కాళిదాసు, పి.వెంకటేశ్వర్లు, జి.ఉమశ్రీ, కె.రోశయ్య, జె.శంకరరావు, ఎస్.లూథర్, ఎస్.బాబు, టి.ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బి.ఏసుదాయమ్మ, పి.భారతి, పి.శ్రీనివాసరావు, డి.రమేష్‌బాబుతోపాటు వివిధ పార్టీలు, సంఘాల నాయకులున్నారు.

నివాళులర్పిస్తున్న విజయ్‌కుమార్ తదితరులు

కేళీలొచ్చిన పొలంలో అధికారుల పరిశీలన

ప్రజాశక్తి-ఈపూరు : మండలంలోని ఊడిజర్లలో నందీశ్వర వరి విత్తనాలను సాగుచేసిన వరి పొలాల్లో కేళీలు ఎక్కువగా వచ్చిన నేపథ్యంలో పైరును ఎడిఎ బి.రవిబాబు, ఏవో రామారావు సోమవారం పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ గ్రామంలో సుమారు 60 మంది రైతులు ఈ రకం విత్తనాలు సాగు చేశారన్నారు. కేళీలు వచ్చిన దృష్ట్యా బాధిత రైతులు ఎకరాకు ఎంత మొత్తంలో నష్టం వాటిల్లుతుందో లిఖితపూర్వక ఫిర్యాదు ఇస్తే నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. కంపెనీ ప్రతినిధులు, శాస్త్రవేత్తల సమక్షంలో పొలాలను మరోసారి పరిశీలిస్తామని, నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు.

రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలి

ప్రజాశక్తి-ముప్పాళ్ల : బొల్లవరం, దమ్మాలపాడు సిపిఎం శాఖ మహాసభ సోమవారం జరిగింది. ఆ పార్టీ మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడుతూ రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయాన్ని తక్షణమే అందించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు ఇతర నిబంధనలతో నిమిత్తం లేకుండా రైతుల వద్ద ఉన్న పత్తినంతా క్వింటాళ్ రూ.10 వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలతోపాటు పలు సమస్యలపై తీర్మానాలను మహాసభ ఆమోదించింది. అనంతరం శాఖ కార్యదర్శిగా షేక్ అబ్బాస్‌ను సభ్యులు ఎన్నుకున్నారు.

పత్తి క్వింటాళ్ రూ.10 వేలకు కొనాలి : రైతుసంఘం

ప్రజాశక్తి - పెదకూరపాడు

సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి క్వింటాళ్ రూ.10 వేలకు కొనాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతుసంఘం ఆధ్వర్యంతో తహశీల్దార్ దానియేలుకు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతుసంఘం పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి డి.శేషారావు మాట్లాడుతూ కొనుగోళ్లను సత్వరమే ప్రారంభించాలని, తేమశాతం నిబంధనలు సడలించి రైతు వద్ద ఉన్న పంటంతా కొనాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాళ్ ధర రూ.7521 రైతులకు గిట్టుబాటు కాదన్నారు. వర్షాలకు ప్రత్తి పంట దెబ్బతిన్న నేపథ్యంలో నాణ్యత అంశంలో నిబంధనలను సడలించాలన్నారు. కౌలు రైతుల్లో ఎక్కువ మందికి గుర్తింపు కార్డులు అందలేదని, వ్యవసాయ శాఖాధికారి ధ్రువీకరణతో వారి వద్ద ఉన్న పంటనూ కొనాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎ.వెంకట కృష్ణారావు, ఎం.మస్తాన్‌రావు, షేక్ జానీబాష, ఎం.నరసింహారావు, నరేష్ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి - అమరావతి

మండలంలోని ఎండ్రాయి గ్రామానికి చెందిన సిపిఎం కార్యకర్త నండూరి వెంకటేశ్వరరాజుపై దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు డిమాండ్ చేశారు. అమరావతి ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వెంకటేశ్వరరాజును నాయకులు సోమవారం పరామర్శించారు. వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ గ్రామంలో ఒక మహిళకు అన్యాయం జరిగిందని తమను సంప్రదించగా అండగా ఉంటామని భరోసా ఇచ్చామని, ఇది గిట్టని గోరంట్ల శివ నాగ శేఖర్ రాజు, అతని తండ్రి, టిడిపి నాయకుడైన నాగమల్లేశ్వరరావు, అతని బామ్మర్ది రత్నాకర్ ప్రసాద్ రాజు దాడి చేశారని చెప్పారు. ఇప్పటికే పలుమార్లు తనతోపాటు కుటుంబ సభ్యులనూ దుర్భాషలాడారని, ఇంటి ముందు మురుగు నీరు నిల్వ ఉండేలా చేసి ఇబ్బంది పెట్టారని వివరించారు. అనంతరం రవిబాబు మాట్లాడుతూ దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు వెంకటేశ్వరరాజుకు, అతని కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. పరామర్శించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు, సయ్యద్ మొహిద్దీన్ వలి, ఎస్‌కె.రఫీ, ఆంజనేయరాజు ఉన్నారు.

అమరావతికి తరలివచ్చిన సందర్శకులు

ప్రజాశక్తి - అమరావతి : కార్తీక సోమవారం సందర్భంగా స్థానిక అమరేశ్వరాలయాన్ని వివిధ ప్రాంతాలకు చెందిన వారు భారీగా వచ్చి సందర్శించారు. తెల్లవారుజామునే కృష్ణా నదిలో స్నానాలు ఆచరించారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక అభిషేకాలు చేశారు. సందర్శకుల కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా సిఐ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎసిసి కార్మికుల నిరసన

దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన జొన్నా శివశంకరరావు

ఫ్యాక్టరీ స్థలంలో గుడిసెలు వేసిన కార్మికులు

ఆర్థిక వనరులు సమకూర్చుకుని పక్కాఇళ్ల నిర్మాణం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం చేస్తున్న పోరాటం ఉధృతం చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా సోమవారం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల దీక్ష శిబిరాన్ని అంబేద్కర్ విగ్రహం ముందు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ అధ్యక్షతన నిర్వహించిన సభలో శివ శంకర్ రావు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. పది కోట్ల రూపాయలకు కారు చౌకగా కాజేసిన సిమెంట్ ఫ్యాక్టరీ భూమి యజమానులు, కార్మికులకు ఇవ్వవలసిన బకాయిలు చెల్లించడంలో తాత్సరం చేయడం తగదన్నారు. 137 ఎకరాల భూమి విలువ వ నేడు రూ2000 కోట్ల వరకు పలుకుతుందని, అందులో నాలుగ వంతు కార్మికులకు చెల్లిస్తే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ ఆది, సోమవారాలు వివిధ చర్చిల్లో పాస్టర్లను కలిసిన సందర్భంలో వారు మద్దతు తెలపడం అభినందనీయమని చెప్పారు. నులకపేట, డోలాస్ నగర్, బ్రహ్మానందపురం, ప్రకాష్ నగర్, ఎమ్మెల్యే రామయ్య కాలనీ డాక్టర్ ప్రాంతాల్లో కరపత్రాలు ద్వారా ఇప్పటికే కార్మికుల న్యాయమైన సమస్యకు మద్దతు ఇవ్వమని విస్తృత ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం జరిగే నిరసన కార్యక్రమంలో ఫ్యాక్టరీ కార్మికులందరూ పిల్లాపాపలతో సహా కుటుంబాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) నాయకులు కే ఆదినారాయణ మాట్లాడుతూ ఫ్యాక్టరీ కార్మికుల పోరాటంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. చుట్టుపక్కల ఉన్న ప్రజలను మద్దతు కూడగట్టాలని చెప్పారు. కార్మికులు మాట్లాడుతు ఫ్యాక్టరీ భూముల్లో తాత్కాలికంగా ప్రస్తుతం గుడిసెలు వేసుకుంటున్నామని, ఆర్థిక వనరులు సమకూర్చుకుని పక్కా ఇళ్ల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. న్యాయం చేయాలని అడిగితే నాయకులను బైండోవర్ చేయడం దారుణమన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకూ ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యెహోషువ, బి ఆశీర్వాదం, బి అంకయ్య, సూర్య ప్రకాష్, పిచ్చయ్య, వై సుబ్బారావు, కోటేశ్వరరావు, ఎస్ కే రహితుల్లో, గోపి పలువురు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల దీక్షా శిబిరాన్ని ప్రారంభిస్తున్న జొన్నా శివశంకరరావు

మధ్యాహ్న భోజనం నమూనా ప్రదర్శన

పాఠశాల విద్యార్థుల కోసం ఏటా రూ.2 వేల కోట్లు : కోన శశిధర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకానికి ప్రతి ఏటా రూ. 2,000 కోట్లు ఖర్చు చేస్తుందని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ అన్నారు. మంగళ గిరి సీకే కన్వెన్షన్ హాల్లో సోమవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం (స్టాండర్డ్ డైజేషన్ ఆఫ్ మధ్యాహ్న బడి భోజనం) మెనూ ప్రామాణికతపై నిర్వహించిన వర్క్ షాప్ ని కోన శశిధర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు ఎంతో మంచి సంకల్పంతో రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న బడి భోజన పథకానికి ప్రతి ఏటా రూ. 2,000 కోట్లు ఖర్చులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 400 కోట్లు రూ. 1600 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనంలో మంచిగా ఆహార పదార్థాలు అందించాలనే విషయంపై అన్ని జిల్లాల మంచి మెనూ తీసుకునే విధంగా కసరత్తు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో వివిధ ఆహారపు అలవాట్లు ఉన్నాయని, రాయలసీమ, ఉత్త రాంధ్ర, కోస్తాంధ్రలో స్థానికంగా పండించే కూరగాయ లను ఆహార పదార్థాలుగా అందించే మెనూలో చేర్చాలనుకున్నామన్నారు. పిల్లలకు బలవర్థకమైన ఆహారం అందినప్పుడే బాగా చదువుకుంటారని, అందించే ఆహారపు మెనూతోపాటు, పోషకవిలువలు ఉండేలా, పిల్లలు ఇష్టపడే ఆహారాన్ని ఉంచితే వారు ఇష్టంగా తీసుకుంటారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థాని కంగా దొరికే చింతపండు పులిహోర లాంటి వాటి స్థానంలో గుమ్మడికాయతో మంచిగా తయారు చేసే ఆహార పదార్థా లను ఇష్టంగా తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో పిల్లలు బాయిల్డ్ కోడిగుడ్డు అంటే ఇష్టంగా తింటారని.. కొన్ని ప్రాంతాల్లో పిల్లలు వేయించిన కోడిగుడ్లు ఎక్కువగా తీసుకుంటారన్నారు. నేను రాష్ట్రంలోని మూడు ప్రాంతాలైన అనంతపురం, విజయనగరం, గుంటూరులలో జిల్లాల్లో కలెక్టర్‌గా పనిచేసానన్నారు. అనంతపురం జిల్లాలో వారు తీసుకున్న ఆహార పదార్థాలను కడప జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో తీసుకోరని, ప్రాంతాన్ని భట్టి ఆహారపు అలవాట్లు మారుతూ ఉంటాయన్నారు. రాయల సీమలో ఒక విధమైన ఆహారపు అలవాట్లు కోస్తాంధ్రలో ఒక విధమైన ఆహారపు అలవాట్లు ఉత్తరాంధ్ర వారికి ఇంకో విధమైన ఆహారపు అలవాట్లు ఉన్నాయన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన మెనూ అమలు చేస్తే పిల్లల పౌష్టికాహా రానికి ఉపయోగపడి వారు బాగా చదువుకునే విధంగా తోడ్పడటంతోపాటు భావి భారత పౌరులుగా తయారవుతారన్నారు. స్థానికంగా అందుబాటులో ఉండే కూరగాయలను దృష్టిలో ఉంచుకొని మెనూ తయారుచేస్తే పిల్లలందరికీ ఇష్టమైన మెనూగా ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి కృతికా శుక్లా, పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి 8 నుండి సిపిఎం ప్రజాపోరును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి, తాడేపల్లి

ఈనెల 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే ప్రజా పోరు ప్రచార ఉద్యమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు పిలుపిచ్చారు. సోమవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎస్ఎస్ చంగయ్య, నాయకులు వై కమలాకర్, ఎం బాలాజీ, ఎస్ వెంకటేష్, ఎం చలపతిరావు, జె నవీన్ ప్రకాష్, వివి జవహర్‌లాల్ తదితరులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా సమస్యల పరిష్కారానికై జరిగే ప్రజా పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రిం చలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. మంగళగిరి పట్టణంలో ఈనెల 12,13 తేదీలలో ప్రజా పోరు కార్యక్రమంలో జరుగుతుందని తెలిపారు. 14వ తేదీన మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ కార్యాల యం వద్ద ధర్నా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

తాడేపల్లి మండలం ఉండవల్లిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం రవి, నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఈమని రామా రావు, ఎస్ ఇమ్మానియేల్ రాజు, కే జగదీశ్వర్ రెడ్డి ఆర్ వి రాఘవయ్య పి గాంధీ తదితరులు ప్రజాపోరు జయప్రదం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతు నవంబర్ 8 నుండి 15 వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇంటింటా సిపిఎం శ్రేణులు ప్రచారం చేయనున్నట్లుగా తెలిపారు. నవంబర్ 15 న ప్రజలను సమీకరించి జిల్లాలోని మండల కేంద్రాల వద్ద నిరసనలు, ధర్నాలు చేపడతామని అన్నారు. అడ్డు అదుపు లేకుండా రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర వస్తువు లు, పెట్రోల్, డీజిల్ వంటగ్యాస్, విద్యుత్, మందులు, బియ్యం ధరలను అరికట్టాల నీ అన్నారు. నిరుద్యోగం లేకుండా చేస్తామని మాటలకే పరిమితం కాకుండా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు చిత్త శుద్ధితో వ్యవహరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపాలని అన్నారు. రాజధాని నిర్మాణానికి విభజన హామీల చట్టంలో పేర్కొన్న విధంగా కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయించాలని, అప్పుగా కాకుండా గ్రాంటుగా ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ భూముల లో ఇల్లు వేసుకొని నివసిస్తున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ,ఇల్లు కట్టించి ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీలు, ఆశాలు, ఇతర స్కీం వర్కర్స్ కు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతనాలు పెంచి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పై సమస్యల పరిష్కారానిక చేపట్టిన ప్రజాపోరు జయప్రదం చేయాలని కోరారు.

మంగళగిరి, తాడేపల్లిలో కరపత్రం ఆవిష్కరణ

ర్యాలీలకు అనుమతి తప్పనిసరి : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో ఏదైనా ర్యాలీ , ఊరేగింపు నిర్వహించాలనుకునే వారు పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి లేని ర్యాలీపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వహకులదేనని అన్నారు. కొంతమంది ర్యాలీలు, ఊరేగింపు సమయాల్లో విచ్చలవిడిగా ప్రవర్తిస్తూ ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తూ, ప్రజలను భయాందోళనలకు, అసౌకర్యానికి గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్టు తెలిపారు. డిజె సౌండ్ వినియోగం, క్రాకర్స్ కాల్చడం నిరోధించాలన్నారు.

ప్రొఫెసర్ ఠాకూర్‌ను సత్కరిస్తున్న కాలేజి చైర్మన్, ప్రిన్సిపాల్ తదితరులు

ఔషధ వినియోగంపై చలపతిలో సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో రెండ్రోజులపాటు నిర్వహించనున్న ఔషధ వినియోగం సురక్షిత, సమర్థతపై అవగాహన సదస్సు సోమవారం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియ రిటైర్డ్ సెక్రెటరీ ప్రొఫెసర్ ఆర్.ఎస్.ఠాకూర్ హాజరై ప్రసంగిస్తూ ఔషధ నామకరణం ఒక సమగ్ర ప్రక్రియ అని, దీని ద్వారా ప్రతి ఔషధం యొక్క ప్రత్యేకతను నిర్ధారించటమే కాకుండా దాని అభివృద్ధి, నియంత్రణ ఆమోదం, వైద్య వినియోగంలో దాని గుర్తింపును సులభతరం చేస్తుందన్నారు. ఔషధాలను సురక్షితంగా, సమర్థవంతంగా ఉపయోగించటంలో ఇది సహాయ పడుతుందన్నారు. సదస్సులో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు ప్రసంగించారు.

ఓవరాల్ ఛాంప్ తూర్పుగోదావరి

ద్వితీయ స్థానంలో గుంటూరు - ముగిసిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎపి బాలబాలికల అండర్-17 వెయిట్ లిఫ్టింగ్ పోటీలు సోమవారంతో ముగిసాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ రవికుమార్ పర్యవేక్షణలో జరిగిన ఆఖరి రోజుపోటీల్లో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. పోటీలు ముగింపులో తూర్పు గోదావరి బాలబాలికల జట్లు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకుని విజేతలుగా నిలిచాయి. గుంటూరు జిల్లా బాలబాలికల జట్లు రెండవ స్తానం దక్కించుకున్నాయని కార్యక్రమ అర్గనైజింగ్ సెక్రెటరీ నాగశిరీష తెలిపారు. ఈ క్రీడల్లో ఎంపికైన బాలబాలిలు మణిపూర్ లో జరగబోయే జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో పాల్గొంటారని వ్యాయమ ఉపాధ్యాయులు కె అశోక్ బాబు తెలిపారు.

బాలికల విభాగంలో విజేతల వివరాలు

వెయిట్ లిఫ్టింగ్ 81 కేజీల బాలికల విభాగంలో సిహెచ్ సాత్విక (తూర్పు గోదావరి) ఎండి నూర్జహాన్(కష్ణ), కె తనూశ్రీ (గుంటూరు) 81 కేజీలు పైవిభాగంలో కె ఆలేఖ్య(అనంతపూర్), జి స్వాతి(గుంటూరు),ఎన్ జ్యోత్స్న(తూర్పు గోదావరి), బెస్ట్ లిఫ్టర్ ట్రోఫీసిహెచ్ జుహిత గుణ(తూర్పు గోదావరి) అందుకున్నారు.

బాలుర విభాగంలో విజేతల వివరాలు

102 కేజీల విభాగంలో జి సుబ్రహ్మణ్యం(తూర్పు గోదావరి), ఎస్ దూద్ వలి(కర్నూలు), వి దీనరాజు(విశాఖ), 102 కేజీల పైన విభాగంలో వి అపురూప్ (తూర్పుగోదావరి), జివిస్డి శ్రీ చంద్ర (ప్రకాశం), టి నాగ దీపక్ (అనంతపురం)బెస్ట్ లిఫ్టర్ ట్రోఫీ షేక్ మాబు అర్షద్(కడప) అందుకున్నాడు.

ఉల్లాస్ కార్యక్రమంపై శిక్షణ

ప్రజాశక్తి - పెదకూరపాడు : నిరక్ష రాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమంపై డ్వాక్రా యానిమేటర్లకు, యాక్టీవ్ మెంబర్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం శిక్షణిచ్చారు. ఎంపిడిఒ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒతోపాటు ఎపిఎం సునీత మాట్లాడుతూ గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించాలని, వారిలో 10 మందిని స్థానిక గ్రూపు యాక్టివ్ సభ్యులు లేదా గ్రామ సమాఖ్య అసిస్టెంట్‌ను వాలంటీర్‌గా పెట్టి ఆరు నెలలు వారు వయోజన విద్యా కేంద్రం వారి సహకారంతో వారికి 8 అంశాల మీద శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షకులు ఎవరైతే ఉన్నారో వారికి మార్చిలో రాత పరీక్ష నిర్వహించి ప్రభుత్వం వారి నుండి సర్టిఫికెట్ ఇస్తామన్నారు.

డోలి మోతలపై ప్రభుత్వ సమాధానం ఏమిటి?

ప్రజాశక్తి-చిలకలూరిపేట : మౌలిక సదుపాయాలు, అభివృద్ధికి గిరిజన గ్రామాలు నేటికీ దూరంగానే ఉన్నాయని, డోలీ మోతలు ఇప్పటికీ తప్పటం లేదని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బి.శ్రీను నాయక్ అన్నారు. స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్‌లోని సంఘం కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో తాగునీరు, వీధి దీపాలు, రోడ్లు లాంటివి సరిగా లేవన్నారు. జికె విధి మండలం బూసకొండ గ్రామానికి చెందిన జర్త కాసులమ్మ తీవ్ర అనారోగ్యానికి గురైతే ఆ గ్రామానికి రోడ్లు సక్రమంగా లేకపోవడం వల్ల అంబులెన్స్ పోయే మార్గము లేక ఎనిమిది కిలోమీటర్లు డోలి మోసుకుంటు ప్రభుత్వాస్పత్రికి తరలించాల్సి రావడం శోచనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డోలి మోతులుండవు అని చెప్పిన ప్రభుత్వం ఈ సంఘటనపై ఏమని సమాధానం ఇస్తుందని ప్రశ్నించారు.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - యడ్లపాడు : మండల కేంద్రమైన యడ్లపాడులో అధికారులు ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నుండి కొత్తూరు సెంటర్లోని రాజీవ్ గాంధీ బొమ్మ సెంటర్ వరకు సైడు కాల్వలపై ఆక్రమాలను పొక్లెయిన్లతో తొలగింపజేశారు. పనులను పంచాయతీ కార్యదర్శి ఎ.శశికళ పర్యవేక్షించారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఫణికుమార్

తప్పిదాలు లేకుండా సోషల్ ఆడిట్

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ : తప్పిదాలకు తావులేకుండా షోషల్ ఆడిట్ చేయాలని సిబ్బందికి ఎంపిడిఒ ఫణి కుమార్ చెప్పారు. మండల సోషల్ ఆడిట్ కో-ఆర్డినేషన్ సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగింది. సోషల్ ఆడిట్ గురించి స్టేట్ రిసోర్స్ పర్సన్ సోషల్ ఆడిట్ జెఎస్ రాజు వివరించారు. ఏపిఓ నాగశ్రీనివాస్ మాట్లాడుతూ సిబ్బంది అందరు ఆడిట్ వారికి పూర్తిగా సహకరించాలని కోరారు. ఈవోపిఆర్డీ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆ తెగులును పూర్తిగా నివారించే మందులు లేవు..!

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం పాలపాడులోని వరి పొలాలను జిల్లా వనరుల కేంద్రం, శిక్షణా కో-ఆర్డినేటర్ ఎం.శివ కుమారి, లాం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు పి.అమరజ్యోతి, ఎన్.సాంబశివరావు, ఎడిఎ పి.మస్తానమ్మ సోమవారం పరిశీలించారు. పైరుకు ఎండు తెగులు సోకడంపై ప్రజాశక్తిలో 'మందులు కొట్టినా మార్పు లేదు' శీర్షికతో సోమవారం వార్త ప్రచురితమవగా అధికారులు స్పందించారు. తెగులును సమర్ధవంతంగా నివారించే మందులు లేవని, ఎకరాకు 25 కిలోల పొటాష్ వాడాలని రైతులకు సూచించారు. తెగులు ప్రారంభ దశలో కాపర్ ఆక్సీ క్లోరైడ్ 600 గ్రాములు 20 గ్రాములు స్ట్రెప్టో సైక్లిన్ కలిపి పిచికారీ చేయాలన్నారు. అగ్గితెగులు లక్షణాలు గమనించిన వారు ఎకరాకు 120 గ్రాముల ట్రెట్క సైక్లోజోల్ పిచికారీ చేయాలని చెప్పారు.

తెగులు సోకిన వరి పైరు పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ఫెన్సింగ్, హాకీ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 బాల బాలికల ఫెన్సింగ్, హాకీ జిల్లా జట్ల ఎంపికలు మండలంలోని నందిగామ జెడ్‌పి పాఠశాలలో సోమవారం నిర్వహించారు. 130 మంది క్రీడాకారులు హాజరవగా ఎంపికలను అండర్-19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి.నరసింహారావు పర్యవేక్షించారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు ఈనెలలోనే జరిగే 68వ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పిఇటిలు ఎల్.పిచ్చయ్య, బి.అనీల్‌దత్తా నాయక్, కె.సునీత పాల్గొన్నారు.

ఫెన్సింగ్ బాలుర జట్టు.. ఈప్పి విభాగంలో... : ఎం.దేవేందర్, కె.తేజేశ్వర్‌నాథ్, పి.ఇంద్రసేనారెడ్డి, ఎం.సంతోష్. ఫాయిల్ విభాగంలో... : డి.డానిజాష్, ఎల్.వివేక్ రాజ్, ఎస్.కిరణేశ్వర్‌రెడ్డి, ఎన్.గోపీచంద్. సాబర్ విభాగంలో...: డి.డానియేల్ నిహాల్, ఎస్.గగన్ ధీర్, షేక్.మహీర్, ఆర్.త్రివేంద్ర.

బాలికల జట్టు... పాయిల్ విభాగంలో...: పి.పల్లవి, సిహెచ్.హదాష్, పి.బ్యూలా, ఎ.మహేశ్వరి. సాబర్ విభాగంలో...: పి.అనురాధ, కె.నాగజ్యోతి, సిహెచ్.రిజ్వా, పి.జెస్సికా. ఈప్పి విభాగంలో...: ఇ.అక్షిత, బి.సిరిచందనారెడ్డి, డి.స్వాతి, షేక్.జాస్మిన్

హాకీ బాలుర జట్టు : వై.చంటి, షేక్ ఉమర్ ఫరూక్, టి.వెంకటకృష్ణ, కె.హరిహరన్, ఎం.శివమణి, కె.సాగర్‌బాబు, కె.విజయ చోళుడు, వి.భార్గవ్, వై.చిరంజీవి, వి.బాల మణికంఠ, టి.మహేష్‌బాబు, వి.జాకోబ్, షేక్ హనీఫ్, షేక్ రియాజ్, కె.యశస్వి కార్తీక్ కుమార్, షేక్ ఇమాంస, జి.సంతోష్, స్టాండ్‌బైలుగా.. వై.లక్ష్మీప్రసాద్, పి.సాంబశివరావు, పి.సాయి హర్షవర్ధన్‌రెడ్డి

హాకీ బాలికల జట్టు : షేక్ జాస్మిన్, ఎన్.ఉమా మాధవి, సిహెచ్ జ్ఞానశ్రీ అర్చన, ఎన్.రమ్య, కె.త్రివేణి, షేక్ ఆసిఫా తబసమ్, షేక్ సుల్తానా, ఎ.హారిక, డి.స్వరూప, ఆర్.లీలాప్రసన్న, బి.లావణ్య, కె.లక్ష్మీదుర్గ, ఎ.ఈశ్వరలక్ష్మి, బి.దుర్గామహేశ్వరి, వై.శిరీష, కె.గాయత్రి, జి.కుసుమ, వి.శ్రీనాగ ప్రసన్నలక్ష్మి, స్టాండ్ బైలుగా.. షేక్ సుహానా, షేక్ ఆసిఫా ఎంపికయ్యారు.

సమస్యలపై ఎమ్మెల్యేకు కార్పెంటర్ల విన్నపం

ప్రజాశక్తి- వెల్దుర్తి

కార్పెంటర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో శ్రీలక్ష్మీచెన్నకేశవ కార్పెంటర్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యేను సోమవారం కలిసి తమ సమస్యలను విన్నవించారు. మాచర్ల పట్టణంలో కార్పెంటర్లు షాపులు పెట్టుకునేందుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో ఆదరణ పథకం ద్వారా పనిముట్లు ఇచ్చేవారని, ఆ పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. రెడీమెడ్ వస్తువులు అందుబాటులోకి రావటం వల్ల కార్మికులకు పనులు దొరకటం లేదని, స్కిల్ డెవలంప్‌మెంట్ శిక్షణ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేసి కార్మికులకు కొత్త పరిజ్ఞానంపై శిక్షణ ఇప్పించాలన్నారు.

ఎమ్మెల్యేకు బుద్ధప్రతిమను బహుకరిస్తున్న కార్పెంటర్లు

ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకటాచారి, కె.సత్యనారాయణచారి, కోశాధికారి టి.సత్యనారాయణచారి, గౌరవాధ్యక్షులు షేక్ సైదావలి, శ్రీరాందాసు నాగబ్రహ్మాచారి ఉన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 27 మంది 'తిరుమల' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

నరసరావుపేట మండలం జొన్నలగడ్డలోని తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో చెన్నైకి చెందిన ప్రఖ్యాత జెడ్ ఎఫ్ వ్యాబ్ కో కంపెనీ సోమవారం ప్రాంగణ ఎంపికలు చేపట్టగా 27 మంది ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ తెలిపారు. కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు ప్రదీప్, సతీష్‌లు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు 171 మంది హాజరవగా 27 మంది ఎంపిక య్యారని చెప్పారు. వీరు శిక్షణ కాలంలో రూ 2.40 లక్షల వార్షిక వేతనం పొందుతారని చెప్పారు. ఎంపికైన వారిని కాలేజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, సెక్రటరీ - కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ అభినందించారు.

నెట్‌బాల్ పోటీల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన నెట్‌బాల్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని స్థానిక నారాయణ స్కూల్ హెచ్ఎం కె.శేషగిరిరావు తెలిపారు. అండర్-17 విభాగంలో ఎం.సీతారాం నాయక్, అండర్-19 విభాగంలో కె.శ్రీదివ్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ మేరకు విద్యార్థులను పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. ఎజిఎం లక్ష్మారెడ్డి, పిఇటి కృపారావు, ఏవో స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రాస్‌కంట్రీ పోటీలకు కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాపట్ల జిల్లా ఖాజీపాలెం కెవిఆర్ కెవిఆర్- ఎం.కె.ఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 3న నిర్వహించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రాస్ కంట్రీ పురుషుల, మహిళల పరుగు పోటీల్లో తమ కళాశాల విద్యార్థినులు ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. కె.విశాలాక్షి, ఎం.శిరీష, టి.కస్తూరి ఈనెల 18, 19 తేదీల్లో కర్ణాటక రాష్ట్రం మంగుళూరులో జరిగే జాతీయ స్థాయి అంతర్ విశ్వవిద్యాలయం క్రాస్ కంట్రీ పోటీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారని చెప్పారు. ఎంపికైన వారిని కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, పీడీ ఈదర ఆదిబాబు, సిబ్బంది ఎస్.కె సర్దార్, ఎస్.కె మహమ్మద్, అధ్యాపకులు అభినందించారు.

పార్టీలకతీతంగా సిఎం సహాయనిధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : పేదల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తామని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురజాల నియోజకవర్గంలోని 19 మందికి సిఎం సహాయ నిధి కింద రూ.25 లక్షలు మంజూరవగా చెక్కులను పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే సోమవారం అందించారు. పట్టణానికి చెందిన చిన్నారి లివర్ సమస్యతో భాదపడతుంటే సిఎం సహాయనిధి ద్వారా రూ.16 లక్షలు అందిచామని చెప్పారు. పార్టీలకతీతంగా ఎవరైనా సరే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి పొందొచ్చన్నారు.

మాట్లాడుతున్న అదనపు కమిషనర్

స్కిల్ సర్వేపై సచివాలయ కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో వార్డు సచివాలయాల వారీగా ఇంటింటి స్కిల్ సర్వే పక్కాగా చేసి, ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని నగర అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు తెలిపారు. గుంటూరు నగరంలో యువత నైపుణ్యంపై చేపట్టనున్న సర్వేపై వార్డు సచివాలయ కార్యదర్శులకు సోమవారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ సర్వేలో ప్రతి ఒక్కరి చదవు, ఉద్యోగం వివరాలు, గతంలో చేసిన ఉద్యోగ సమాచారం తదితర వివరాలు సమగ్రంగా సేకరించి యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. సర్వే విధుల నుండి ఏఒక్కరికీ మినహాయింపు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువత నైపుణ్య గుర్తింపు కోసం ప్రత్యేకంగా క్యాంపెయిన్ ప్రకటించిందని తెలిపారు. అనంతరం సర్వేపై స్టేట్ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ గోపికష్ణ క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన సర్వే, యాప్ లో అప్‌లోడ్ చేయాల్సిన విధానంపై కార్యదర్శులకు అవగాహన కల్పించారు. కార్యకమంలో జిఎంసి డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, ఉపాసెల్ పిఓ రామారావు, జిల్లా ఉపాధి అధికారి రమాదేవి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి సంజీవరావు, జిఎంసి కో ఆర్డినేటర్ మనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ సమ్మిట్‌లో వర్సిటీ ఇంజినీరింగ్ విద్యార్థులకు అవకాశం

ఆరు టీముల విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన విసి, తదితరులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలోని డ్రోన్ ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా ఏపీ డ్రోన్ కార్పొరేషన్, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ మరియు డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన అమరావతి డ్రోన్ ఎక్థాన్ 2024లో పాల్గొన్న వారికి సోమవారం ఉపకులపతి ఆచార్య కె. గంగాధరరావు, రెక్టర్ ఆచార్య కే రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం లు ప్రశంస పత్రాలను అందజేశారు. అక్టోబర్ 18- 20 తారీకులలో అమరావతి డ్రోన్ సమ్మిట్ కి రెండు రోజులు ముందు నిర్వహించి డ్రోన్ టెక్నాలజీలో ఉన్న వినూత్ననమైన ఐడియాలను ఎలా అమలు చేస్తున్నారు సాధ్యాసాధ్యాలు పరిశీలించారు. ఈ ఎక్థాన్‌కు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల నుండి డ్రోన్ సమ్మిట్‌లో ఏడు టీములు పాల్గొనగా వాటిలో ఆరు వైల్డ్ లైఫ్ రెస్క్యూ అండ్ కన్జర్వేషన్, అర్బన్ టెక్ పయనీర్స్ (డిటెక్షన్ ఆఫ్ అనాథరైస్డ్ కన్స్ట్రక్షన్స్), ఐ ఆన్ స్కై (ప్రీ అండ్ పోస్ట్ డిజాస్టర్ మేనేజ్మెంట్), ఏరోవిజన్ ఇన్నోవేటర్స్ (ఆబ్జెక్ట్ డిటెక్షన్ యూజింగ్ డీప్ లర్నింగ్), స్పార్క్ ఇగ్నేటర్స్ (లాజిస్టిక్స్ ఎఫిషియన్సీ అండ్ ట్రాన్స్పోర్టేషన్), రియల్ టైం క్రాప్ హెల్త్ మానిటరింగ్ టీములను ప్రజెంటేషన్‌కు షార్ట్ లిస్ట్ చేశారు. షార్ట్ లిస్ట్ అయినా విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య సిద్దయ్య, సహాయ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం. గోపీకృష్ణ, డాక్టర్ చంద్రమౌళి, కోఆర్డినేటర్స్ డాక్టర్ చింక తిరుమల రావు, డాక్టర్ వరలక్ష్మి డాక్టర్ జి. ప్రతిభ, డాక్టర్ ఆర్ఎస్ శ్రీనివాస్, డాక్టర్ వి. బాలాజీ, డాక్టర్ సతీష్, డ్రోన్ టెక్నాలజీ ఇంక్యుబేషన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎండి తౌసిఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో మరుద్వతి తదితరులు

రోటరీ క్లబ్ పోటీల్లో బాలకుటీర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

చౌడవరంలోని శ్రీవెంకటేశ్వరా బాలకుటీర్, చేతన విద్యార్థులు రోటరీ క్లబ్ నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన సందర్భంగా వారికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు డాక్టర్ యన్.మంగాదేవి విద్యార్థులను అభినందించారు. అక్టోబర్ 27 నుండి నవంబర్ 3వ తేదీ వరకూ రోటరీ క్లబ్ నిర్వహించిన పోటీల్లో లాంగ్‌జంప్, రిలే రన్, వాలీబాల్, వ్యాసరచన, చిత్రలేఖనం, స్పెల్‌బిలో 6 ప్రథమ బహుమతులు, 5 ద్వితీయ బహుమతులు, 4 తృతీయ బహుమతులు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో సిఎఒ దుర్గారఘురామ్, చేతన నిర్వాహకులు మరుద్వతి, ప్రిన్సిపాల్ యండి.నస్రీన్, మల్లిఖార్జునరావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

దుప్పట్లు, టవల్స్ పంపిణి చేస్తున్న రోటరీ బృందం

తెనాలి రోటరీ క్లబ్ వితరణ

నిర్వాసితులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక 22వ వార్డు పడమట కాల్వ కట్టపై నిర్వాసితులకు దుప్పట్లు పంపిణి చేశారు. రోటరీ అధ్యక్షుడు ఈదర శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న చలికాలంలో కాల్వ కట్టలపై నిర్వాసితులకు ఉపయోగకరంగా ఉంటాయని క్లబ్ తరపున దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేశామన్నారు. రానున్న రోజుల్లో రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం సేవలు విస్తరిస్తామని క్లబ్ కార్యదర్శి దేవయజనం మురళి కృష్ణ అన్నారు. కార్యక్రమంలో ఇంటర్ క్లబ్ రిలేషన్ జోనల్ చైర్మన్ ఈదర వెంకట పూర్ణ చంద్, డయాగ్నస్టిక్ అండ్ హైజాన్ జోనల్ చైర్మన్ కన్నెగంటి మురళీకృష్ణ, షేక్ సుభాని, పావులూరు రాంబాబు, గుమ్మడి వెంకటనారాయణ, మల్లాది అర్జున్, కాకుమాను ఉపేంద్ర, ఆలపాటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మేడికొండూరులో నైపుణ్య గణనపై శిక్షణ

ప్రజాశక్తి-మేడికొండూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఒ తోట చందన అధ్యక్షతన మండలంలోని అన్ని గ్రామాల సచివాలయాలకు నైపుణ్య గణనపై శిక్షణ నిర్వహించారు.యుఎస్‌డిఒ మహమ్మద్ రఫీ ప్రధాన రిసోర్స్ పర్సన్‌గా పలు విషయాలను సచివాలయ సిబ్బందికి తెలిపారు. యాప్‌లో నమోదు గురించి వివరించారు. మండల వ్యాప్తంగా నైపుణ్య గణన చేపడతామని ఎంపిడిఒ చందన తెలిపారు. 15-59 సంవత్సరాల మధ్య ఉన్న వ్యక్తుల నైపుణ్యాన్ని గుర్తించడం, వారి ఆకాంక్షలు, వారిలో దాగి ఉన్న నిపుణత, నైపుణ్యం కూడా సర్వే చేయబడతాయని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వస్తారని, అవసరమైన సమాచారం అందించి సర్వేకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఈ ఒపిఆర్ డి పి పూర్ణ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ

సమస్యలను సత్వరం పరిష్కరించాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఐదు అర్జీలు స్వీకరించినట్లు తెనాలి సబ్ కలెక్టర్ వి సంజన సింహ తెలిపారు. రెవెన్యూ సమస్యలపై మూడు, పంచాయతీ పరిధిలో రెండు సమస్యలపై అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హకీమ్ జనీ కు అవార్డు ప్రధానం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

హకీమ్ జానీకి బాల సాహిత్యరత్న అవార్డు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వేజళ్ల వెంకట సుబ్బారావు స్మారక విద్యా ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం వెంకట సుబ్బారావు 90వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మారీసుపేట పురపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రిని జాతీయ అవార్డు గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర రావు పంపిణి చేసారు. కార్యక్రమంలో ప్రముఖ బాలల గ్రంథ రచయిత హకిం జాని ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో హకీంజాని కు బాల సాహిత్యరత్న పురస్కారం ప్రధానం చేశారు. హకీమ్ జానీ మాట్లాడుతూ బాలల సాహిత్యం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు గ్రంధాలయ పుస్తకాలును పఠించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్రకృతి పరిరక్షణకు మొక్కలును పెంచాలనన్నారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు, చేతి గుడ్డ సంచులు అలాగే చిత్రలేఖనం, ఆటలకు అవసరమైన సామాగ్రిని పంపిణి చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, పుల్లారావు సిఆర్పి శ్రీదేవి లను సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు టియస్వి ప్రసాద్, బి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

7న ఎన్‌జి రంగా జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి -తాడికొండ : ఎన్‌జి రంగా ట్రస్ట్ మరియు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంలో ఆచార్య ఎన్జీరంగా 124వ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎన్ వి వి జి దుర్గాప్రసాద్ సోమవారం తెలిపారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు, అనగాని సత్య ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో రంగా జీవిత విశేషాలు, రైతులు శాస్త్రవేత్తల చర్చాగోష్టి, వ్యవసాయంలో డ్రోన్ వినియోగం జీవ ఇంధనంగా షేపియర్ గడ్డి వాడ కంపై సాంకేతిక చర్చ జరగనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కామినేని కిషోర్ బాబు, కృష్ణ శంకర్, సతీష్, డాక్టర్ ఎన్ వెంకట్ లక్ష్మి పాల్గొన్నారు.

తెనాలిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యుత్ టవర్ లైన్లు మరమ్మతుల కారణంగా మంగళవారం తెనాలి పట్టణంలో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిసిపిడిసిఎల్ తెనాలి టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సుల్తానా బాద్, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతాల్లో ఉదయం 09:00 నుంచి మధ్యాహ్నం 02:00 వరకు విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు అధికారులకు సహకరించాలని వినియోగదారులను కోరారు.

రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయం ఇవ్వాలి

ప్రజాశక్తి - తాడికొండ

రైతులకు పెట్టుబడి సాయం రూ. 20,000 అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ కోరారు. మండలంలోని ఫణిదరం,దామరపల్లి , పొన్నెకల్లు, తాడికొండ గ్రామ సచివాలయ కార్యదర్శులకు ఈ మేరకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ అయిపోయి రబీ సీజన్ ప్రారంభమైన రైతులకు పెట్టుబడి సాయం అందలేదని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ తాడికొండ నియోజకవర్గం ముప్పాళ్ళ శివశంకరరావు, రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు, కే పూర్ణ , ఆర్ శంకర్ రావు, రేపూడి శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

శివాలయంలో అన్నదానం చేస్తున్న సేవా ట్రస్ట్ సభ్యులు

శివాలయంలో అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, అనిత దంపతులు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, కాగ్గా శ్రీనివాసరావు, జూట్రు ఏడుకొండలు, అన్నపురెడ్డి రామకష్ణారెడ్డి, గండికోట అచ్చయ్య, రెడ్డి వీర రాఘవులు, పంచల శివన్నారాయణ, నంద్యాల గోపాలకష్ణ, దుంపల సోములు, తాండవ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల మరమ్మతు కోసం వినతి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం తాడేపల్లి మండలం చిర్రావూరు సచివాలయంలో రైతు సంఘం నాయకులు కూరపాటి సింగయ్య, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40వేలకు పైగా ఉన్న చెరువుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధికంగా 21 వేలకు పైగా ఉన్నాయని గత అనేక సంవత్సరాలుగా చెరువులు అక్రమణలకు గురై కనీస మరమ్మతులకు నోచుకోలేదని అన్నారు. కార్యక్రమంలో ముసునూరి శివ శంకర్, మక్కపాటి గోపి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం ఈవోగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారిగా కెబి శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత ఆలయ సిబ్బంది శ్రీనివాసరావుకు ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందిస్తానని ఈ సందర్భంగా శ్రీనివాసరావు తెలిపారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న యరపతినేని

పిడుగురాళ్లలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని జానపాడు రోడ్డులోని అమరనాథ్ ఎంటర్‌ప్రైజెస్‌లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పత్తికి కనీస మద్దతు ధర 7,521 కేటాయించిందన్నారు. పత్తిలో తేమ శాతం 8 నుండి 12శాతం వరకు మాత్రమే ఉండలన్నారు. పంటను అమ్మదలిచిన రైతులు ఆధార్ కార్డు నకలు మరియు పట్టదారు పాసు పుస్తకం నకలు తీసుకురావలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు కార్యదర్శి ఈశ్వరావు, కూటమి నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎస్ ఆర్‌టిసి బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి డిపోలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నూతన బస్సును ప్రారంభించారు. పిడుగురాళ్ళ నుండి గుంటూరుకు ఈ సర్వీసు వినియోగిస్తామని డిపో అధికారులు తెలియజేశారు. పిడుగురాళ్ళ నుండి గుంటూరుకు ప్రస్తుతం 10 సర్వీసులు నడుపుతున్నామని ఇప్పుడు మరో సర్వీస్‌తో మెత్తంగా 11 సర్వీసులు నడుస్తున్నాయని అన్నారు. ప్రయాణీకులు అవసరాల దృష్ట్యా త్వరలో మరో రెండు సర్వీసులు తీసుకొస్తామని అధికారులు తెలిపారు.

జిల్లా యువజనోత్సవాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో నవంబర్ 8వ తేదీన జరిగే జిల్లా స్థాయి యువజనోత్సవాలలో పాల్గొనే వారు ఈనెల 7వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని స్టెప్ సిఇఒ టి.వి.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 2014 నవంబర్ ఒకటో తేదీ నాటికి 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సును యువతీ యువకులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. జానపదనృత్యం, జానపద గీతాలు, కథా రచన, కవిత్వం, చిత్రలేఖనం, ప్రసంగం, విజ్ఞానం, సాంకేతికతలలోప్రాజెక్టులు పోటీ అంశాలుగా ఉంటాయన్నారు. ప్రదర్శనకు సంబంధించిన సామాగ్రి కళాకారులే సమకూర్చు కోవాలని, ఈ పోటీల్లో ప్రధమ స్థానం సాధించిన వారు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతారన్నారు. కావున ఆసక్తి ఉన్న వారు 0863 2234176, 9398693990, 9295809592 నంబర్లలో సంప్రదించాలన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

జిఎంసి గ్రీవెన్స్‌కు 98 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్‌లో ప్రజలుః ఇస్తున్న ఆర్జీలను మరుసటి వారానికి పరిష్కారం చేయాలని, తమ రోజువారీ క్షేత్ర స్థాయి పర్యటనల్లో సదరు ఫిర్యాదులను నేరుగా పరిశీలిస్తామని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్ నిర్వహించారు డయల్ యువర్ కమిషనర్‌కు 27 ఫిర్యాదులు, గ్రీవెన్స్‌కు 71 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవి, మేనేజర్ బాలాజీ బాష తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డుపై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

జిఎంసి వెహికల్ షెడ్‌లో సెక్యూరిటీగార్డు పి.ముత్తయ్యపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు కోరారు. సోమవారం జిఎంసి కమిషనర్ నిర్వహించిన గ్రీవెన్స్‌లో యూనియన్ నాయకులు, సెక్యూరిటీ గార్డులు అర్జీ అందజేశారు. వెహికల్ షెడ్‌కు ప్రహరీ లేకపోవటంతో దొంగలు షెడ్‌లో వస్తువులు దొంగిలిస్తున్నారని, గంజాయి సేవించిన యువకులు రాత్రులు డ్యూటీలో ఉండే సెక్యూరిటీ గార్డులను ఇబ్బంది పెట్టిన ఘటనలు ఉన్నాయన్నారు. త్వరితగతిన ప్రహరీగోడ నిర్మించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రులు ఇద్దరు సెక్యూరిటీ గార్డులకు డ్యూటీలు వేయాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ ఈ విషయంపై పోలీసు శాఖ వారితో మాట్లాడి నిందితులపై చర్యలు తీసుకునే విధంగా చూస్తానని, ప్రహరీ గోడ నిర్మిస్తామని తెలిపారు. అలాగే బదిలీ పారిశుధ్య కార్మికులకు రెగ్యులర్‌గా పని ఉండేవిధంగా చూడాలని నాయకులు కమిషనర్‌ను కోరారు. నెలలో 10 నుండి 15 రోజులు మాత్రమే పని ఉంటుందని, కావున వారికి అన్ని రోజులూ పని ఉండేలా చూడాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సెక్యూరిటీగార్డులు పి.ముత్తయ్య, ప్రసాద్, బదిలీ కార్మికులు దేరంగుల శ్రీలక్ష్మి, దేరంగుల కామాక్షి, వల్లెపు శారదా, వల్లెపు మల్లిక, వల్లెపు జమున తదితరులు ఉన్నారు.

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 151 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కారవేదికలో అందిన అర్జీలే కాకుండా సిఎంఓ లాగిన్‌లో వున్న అర్జీలను కూడా అత్యంత ప్రాధాన్యతగా పరిగణించి పరిష్కార చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డిఆర్ఓ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు, గుంటూరు ఆర్డిఓ కే.శ్రీనివాసరావు ప్రజల నుండి 151 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

భూముల ప్రభుత్వ రేట్లు తగ్గించాలి..

పాతగుంటూరు ప్రాంతంలో భూముల ధరలు మార్కెట్ రేటు కంటే ప్రభుత్వ విలువ అనేక రెట్లు అధికంగా ఉండటం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని, ప్రభుత్వ విలువ తగ్గించాలని కోరుతూ పాత గుంటూరుకు చెందిన ప్రజలు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పాతగుంటూరులో మార్కెట్ ధర ఎకరాకు రూ.2 కోట్లు ఉంటే ప్రభుత్వ రేటు రూ.7కోట్లు ఉందన్నారు. దీని వల్ల భూములు కొనుగోలు చేసే వారికి రిజిస్ట్రేషన్ ఛార్జీలు దాదాపు రూ.60 లక్షలుగా ఉంటుందని, దీతో కొనుగోలుకు ఎవరూ ముందుకు రావట్లేదన్నారు. మూడు దశాబ్దాల క్రితం మేము భూములు కొన్నప్పుడు ప్రభుత్వ రేటు లక్ష నుండి రూ.2 లక్షలు ఉండేదని నేడు రూ.7 కోట్లు ఉందన్నారు. పెరిగిన రేటుకు అనుగుణంగా క్యాపిటల్ గైన్ కట్టమని ఆదాయ పన్ను శాఖ నోటీసులు పంపిస్తుందన్నారు. గతంలో వారికి రూ.1.50 కోట్లు వరకూ ట్యాక్స్ రూపంలో చెల్లించామని, అమ్మిన వారికీ నోటీసులు వచ్చాయన్నారు. అమ్మినది రూ.కోటి పది లక్షలు ఉంటే అదనంగా ఇంకా డబ్బు కలిపి ఇన్‌కం ట్యాక్స్ చెల్లించాల్సి వస్తుందన్నారు. మా పిల్లల విద్య, పెళ్లి ఇతర అవసరాల కోసం భూములు క్రయ, విక్రయాలు చేయలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. 2017 నుండి అనేక రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవట్లేదని, కావున తమకు న్యాయం చేయాలని కోరారు. భూములకు రేట్లను ప్రభుత్వ రేటును వాస్తవ రూపంలోకి తీసుకురావాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో యడ్ల నాగమల్లేశ్వరరావు, గౌర చంద్రశేఖర్, కుర్రా గాంధీ, యడ్ల వాసు తదితరులున్నారు.

గ్రీన్ అంబాసిడర్‌కు వేతన బకాయిలివ్వాలి

గ్రీన్ అంబాసిడర్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మంచం పట్టిన కార్మికుడు దొడ్డా వసంతరావుకు ఏడాది వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ గ్రీవెన్స్‌లో కార్మికుడి కోడలు మల్లేశ్వరి గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. వసంతరావు గుంటూరు రూరల్ మండలం, తోకవారి పాలెంలో గ్రీన్ అంబాసిడర్‌గా పనిచేశారని, కరోనా సమయంలో కరోనా ఇంజక్షన్ వల్ల అనారోగ్యం వచ్చి మంచం పట్టాడన్నారు. నెల రోజులు విధులకు హాజరు కాకపోవటంతో అప్పటి నుండి పంచాయతీ వారు వేరొకర్ని నియమించుకున్నారు. అప్పటికి పెండింగ్‌లో ఉన్న ఏడాది వేతన బకాయలు కూడా ఇవ్వలేదన్నారు. ఈ విషయంపై పంచాయితీ వారిని పలుమార్లు అడిగినా పట్టించుకోవట్లేదన్నారు. కావున వేతన బకాయిలు విడుదల చేయాలని కోరారు.

బాధితులకు అండగా నిలబడటం బాధ్యత : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రజా ఫిర్యాదుల పరిష్కారాల వ్యవస్థ ద్వారా అందుతున్న ఫిర్యాదుల్లో బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన సోమవారం ప్రజల నుంచి విజ్ఞాపనలు స్వీకరించారు. ప్రజల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, వారికి న్యాయం చేస్తానని వెల్లడించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ల అధికారులు కూడా ప్రజలు తమ వద్దకు ఏదైనా సమస్యతో వస్తే వారి సమస్యను విని వారికి చట్ట పరిధిలో తగిన న్యాయం చేయాలని ఆదేశిం చారు. ప్రజలకు సేవలు అందించడానికి, వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించడానికి పోలీసు వారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా ఎస్‌పి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) రమణ మూర్తి కూడా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

సామ్రాజ్యం సస్పెన్షన్ రద్దు చేయకుంటే జిల్లావ్యాప్త ఉద్యమం

కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల ధర్నాలో మాట్లాడుతున్న వై నేతాజీ

అంగన్వాడీ కార్యకర్త కె.సామ్రాజ్యం అక్రమ సస్పెన్షన్ రద్దు చేయకపోతే అంగన్వాడీలంతా ఉద్యమానికి పూనుకుంటామని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గుంటూరు జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజీ హెచ్చరించారు. సోమవారం సామ్రాజ్యం సస్పెన్షన్ ఉపసంహరించుకోవాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట జిల్లా ఉపాధ్యక్షురాలు యం.ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన ధర్నాలో నేతాజి మాట్లాడారు. అంగన్వాడీలు తమ రోజువారి సెంటర్ల నిర్వహణ విధులకు సంబంధించిన పని ఒత్తిడిలో తీవ్రంగా సతమతమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పించన్ల పంపిణీ పనులు కూడా కేటాయించటమే కాకుండా, అక్రమ సస్పెన్షన్లు మెమోలతో మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. తాడికొండ మండలం, లాంలో నవంబర్ ఒకటో తేదీ పించన్లు పంపిణీ చేస్తున్న సామ్రాజ్యంపై ఎవరో ఫిర్యాదు చేశారని, నిజానిజాలు నిర్ధారణ చేసుకోకుండా ఆమెను సస్పెండ్ చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని, చట్ట విరుద్ధమని అన్నారు. సామ్రాజ్యం తనకు అధికారులు అప్పగించిన 97 మంది పించన్లలో గ్రామంలో అందుబాటులో లేని నలుగురు మినహా మిగిలిన 93 మందికి అదే రోజు పంపిణీ చేసిందన్నారు. రోజంతా శ్రమించి తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి చేసిన అంగన్వాడీ కార్యకర్తను అధికారులు సస్పెన్షన్‌తో సత్కరించారని ఎద్దేవా చేశారు. నూతన ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదు నెలలు అవుతున్నా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోగా, వారిపై వేధింపులకు పాల్పడుతుందన్నారు. గత 42 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం చనిపోయిన అంగన్వాడీలకు మట్టి ఖర్చులు, సర్వేసు పరిహారం అంగన్వాడి వర్కర్లకు రూ.1.20 లక్షలు, హెల్పర్లకు రూ.60 వేలకు సంబంధించిన జీవోలు ఇంతవరకు విడుదల చేయలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. సమ్మె విరమణ సందర్భంగా జులైలో యూనియన్ నాయకత్వంతో చర్చించి జీతాలు పెంపుదల చేస్తామన్న హామీ అమలుకు పూనుకోవడం లేదు. జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులు భర్తీ చేయాలన్నారు. అంగన్వాడీ వర్కర్ల ఖాళీలలో అర్హులైన హెల్పర్లను నియమించేందుకు అన్ని ప్రక్రియలు పూర్తి చేసినా కలెక్టర్ అనుమతి కోసం గత ఎనిమిది నెలలుగా ఫైల్ పెండింగ్‌లో ఉందన్నారు. అంగన్‌వాడీలకు వితంతు పెన్షన్, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. నిరసన కార్యక్రమం అనంతరం గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయ కులు కె.చినవెంకాయమ్మ, కె.రాజ కుమారి, పి.అన్నామని, జి.వెంకట రమణ, ఎస్‌కె పర్వీన్‌బేగం తదితరులు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, వై.గాంధీ రామ్మోహనరావు మద్దతు తెలిపారు.